ఈ వారం
సరసం

# విరహంతో సమరం

— ఇ.టి.రామారావు

డ్రెస్సింగ్ టేబిల్ ముందు కూర్చున్న దివిజ తన అలంకరణలో ఆఖరి అంశంగా లిప్‌స్టిక్ దిద్దుకుంటూ అద్దంలో నుంచి భర్త పడుకున్న మంచం వైపు చూసింది. శేషతల్పం మీద శయనించిన విష్ణుమూర్తిని తలపింపచేస్తూ చెంపకు చెయ్యి ఆనించి పడుకొని భార్యను తదేకంగా చూస్తున్నాడు విష్ణు!

"మీ పేరు విష్ణు అయినంత మాత్రాన ఆ పోజులోనే పడుకోవాలని రూలేం లేదు మహాశయా! మామూలుగా కూడా శయనించవచ్చు మీరు" అన్నది దివిజ.

"జోకు బావుంది కాని. తమరు ఆ అద్దం ముందు కూర్చుని ఇప్పటికి దాదాపు గంటయింది. ఆడవాళ్ళకీ, అద్దానికీ అవినాభావ సంబంధం వుందని నీలాంటి వాళ్ళని చూసే అని వుంటారు. ఇంతకీ ఈ రాత్రికి పూర్తవుతుందా నీ అలంకరణ?" అని ప్రశ్నించాడు కాస్త కోపంగా!

దివిజ లేచి నిలుచుని మంచం దగ్గరకు నడిచివచ్చి "అంటే దాదాపు గంటసేపు నుంచి నా అందాలను ప్రత్యక్షంగానూ, అద్దంలోనూ పరికిస్తూ లొట్టలేస్తున్నారన్నమాట శ్రీవారు" అన్నది.

దివిజను కాసేపు ఉడికించాలనిపించింది విష్ణుకి!

"అంత సీన్ లేదు లేవోయ్! దొంగచాటుగా మరీ చూసి లొట్ట లేసుకోవలసినంత అందాలు ఏమున్నాయో శ్రీమతిగారిలో! పేరు గొప్ప, వూరు దిబ్బ అన్నట్టు దేవకన్యను గుర్తుకు తెస్తూ దివిజ అని పేరు తప్ప!" అన్నాడు.

అతను ఆశించినట్లు దివిజ అలగలేదు, ఆగ్రహం తెచ్చుకోలేదు అతని మాటలకి! మంచానికి బాగా దగ్గరగా జరిగింది. ఒక చేతిని నడుం మీద పెట్టుకొని ఇంకో చేతిని తల వెనక్కి పెట్టి వయ్యారంగా నిల్చుని విష్ణుని చూసి "నాకేమిటోయ్ తక్కువ?" అని అడుగుతూ కళ్ళు అలవోకగా త్రిప్పింది.

ఆ భంగిమ సమ్మోహనంగా వుంది!

లేత పసుపు పచ్చ నైటీ ఆమె ఒంటి రంగులో కలిసిపోయింది. పల్చని ఆ నైటీ ఆమె అందాలకు రక్షణ కాలేకపోతున్నది. ఒక ప్రక్కగా వంగి నిలుచోవటంతో నడుం మీద అందమైన మడత ఏర్పడి రెచ్చగొట్టే విధంగా వుంది.

విష్ణు సరదాగా అలా అన్నాడే తప్ప, నిజంగానే దివిజ గొప్ప సౌందర్యవంతరాలు! అందం అనే పదానికి తిరుగులేని నిర్వచనంలా వుంటుంది ఆమె రూపం. ఆమె మేని వర్ణం. పాలు, తేనె రంగరించి చందనంతో మిళితం చేసినట్టు పచ్చగా మెరుస్తుంటుంది. గుండ్రని ముఖం, అలిచిప్పల్లాంటి కళ్ళు! ఎర్రగా తడి తడిగా మెరిసే పల్చని అధరాలు, శంఖం లాంటి మెడ! ఆ మెడ క్రిందుగా యవ్వనం అంతా అక్కడ పోగు పోసుకుందేమో అనిపించేటంత భారమైన వక్షసంపద! వాటి భారం మోయలేక చిక్కి శల్యమైపోయిందేమో అనిపించే సన్నటి నడుము! ఆ నడుం ప్రదర్శించే వయ్యారాలకి తట్టుకోవడానికే విస్తరించిందనిపించే విశాలమైన కటిభాగం. ఒక్కసారి ఆమెను చూసిన వారెవ్వరైనా మళ్ళీ వెనక్కి తిరిగి ఆమెను చూడాల్సిందే!

విష్ణు ఏం మాట్లాడకపోవటంతో "ఏమిటోయ్ ఆ మౌనం? నాకేం తక్కువో చెప్ప మరి?" అని రెట్టించింది దివిజ!

"ఏమీ తక్కువలేదు. అన్నీ ఎక్కువే!" అని బదులిచ్చాడు విష్ణు! ఈ మాటలంటున్నప్పుడు అతని చూపులు ఆమె ఎదసంపదపై కేంద్రీకృతం అయ్యాయి.

దివిజ ఆ విషయం గమనించింది!

"చూపుని ఎక్కడో నిలిపి "అన్నీ ఎక్కువే" అనటంలో నాకేదో డబుల్ మీనింగ్ ధ్వనిస్తున్నది పతిదేవా!" అన్నది.

విష్ణు చూపు మరల్చుకొని ఆమె కళ్ళల్లోకి చూస్తూ "అన్నీ ఎక్కువే అనడంలో నా ఉద్దేశ్యం పొగరు, పోకిరీతనం అని. కాకుంటే తాళికట్టిన మొగుడిని పట్టుకొని బొత్తిగా భయం, భక్తి లేకుండా ఓయ్, గీయ్ అంటావా!" అన్నాడు.

దివిజ మనోహరంగా నవ్వి విష్ణు జుట్టులోకి చెయ్యి పోనిచ్చి గుప్పిట బిగించి జుట్టు పీకుతూ "నా మొగుడు నా యిష్టం! ఎలాగైనా పిలుస్తాను. ఎక్కువ మాట్లాడితే 'ఒరేయ్' అని కూడా అంటాను. కొన్ని ప్రత్యేక సందర్భాలలో మొగుడుగారిని 'ఒరేయ్' అని పిలిచినా పాతివ్రత్యానికి



భంగం రాదని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. వినలేదా మహామభావా" అని ఎదురు ప్రశ్నించింది.

విష్ణు తన రెండు చేతులు ఆమె నడుం చుట్టూ బిగించి మంచం మీదికి లాగుతూ "ఆ ప్రత్యేక సందర్భం ఏమిటో ప్రాక్టికల్‌గా నాకు చూపించవా మరి?" అన్నాడు.

దివిజ అతని పట్టు విడిపించుకునే ప్రయత్నం చేస్తూ "కాస్త ఆగవయ్యా మగడా! నేనింకా పర్ఫ్యూమ్ స్ప్రే చేసుకోలేదు" అన్నది.

విష్ణు ఆమె ప్రయత్నాన్ని ఏ మాత్రం ఫలించకుండా చేస్తూ ఆమెను విసురుగా మంచం మీదికి లాగి పడేసి కౌగిట్లో బిగిస్తూ "నీ వళ్ళే ఒక పూలబుట్ట! ఇంకా నీకు స్ప్రేలు, పర్ఫ్యూమ్‌లు ఎందుకోయ్?" అన్నాడు.

అతని కౌగిలి ధాటికి వూపిరి ఆడడం లేదు దివిజకు. అదేమీ పట్టనట్లు ఆమె మెడ వంపుల్లో తన ముఖాన్ని చేర్చి ముద్దుల వర్షం కురిపించసాగాడు విష్ణు! అతని ఉధృతానికి ఆమె తొడుక్కున్న నైటీ అస్తవ్యస్తంగా చెదిరిపోయింది. మోకాళ్ళ వరకు తొలగిపోయిన నైటీ ఆమె పాదాల సొగసును బహిర్గతం చేసింది. లేత పసుపు రంగు పులుముకున్న అరటిబోదెల్లా మెరుస్తున్నాయి ఆమె కాళ్ళు. అతని బిగి కౌగిలి బలానికి నైటీ హుక్స్ తెగిపోయి తెల్లని వక్షోజాలు అర్ధనగ్నంగా బయటికి కనిపిస్తూ మమ్మల్ని గమనించవా?" అన్నట్లు రెచ్చగొడుతుంటే ఉద్రేకం అణచుకోలేక ఆ సంపద మధ్యన తలపెట్టి అదమసాగాడు విష్ణు!

దివిజ అతన్ని ప్రక్కకు నెడుతూ "ఏయ్! ఏమిటీ ఆవేశం? రాత్రంతా నన్ను నిద్రపోనిచ్చేటట్లు లేవే నీ ధోరణి చూస్తుంటే! రేపు పొద్దున్నే లేచి నేను వూరికి ప్రయాణం కావాలి. ఆ సంగతి గుర్తుంచుకొని మరీ ప్రవర్తించు" అన్నది.

"చెల్లెలి పెళ్ళి సాకుతో పదిహేను రోజులు ముందుగానే పుట్టింటికి బయలుదేరుతున్నావు గదా వద్దన్నా వినకుండా! అందుకే ఈ శిక్ష నీకు! మళ్ళీ తిరిగొచ్చేదాకా ఈ రాత్రిని నువ్వు మరిచిపోకూడదు. అదే నా ధ్యేయం!" అంటూ మళ్ళీ తన కౌగిలి పట్టు బిగించాడు విష్ణు!

దివిజ అతని ముక్కు పట్టుకొని గుంజుతూ "ఏడిశావు లేవోయ్! పదిహేను రోజులు నువ్వుండగలవా? నేను అలా మా వూరు చేరుకుంటానో లేదో నాలుగో రోజుకల్లా ఏదో ఒక వంకతో అక్కడికి తయారవుతావు. నీ సంగతి తెలియకపోతే కదా నాకు!" అన్నది నవ్వుతూ.విష్ణు గంభీరంగా ముఖంపెట్టి "ఈసారి ఎంత మాత్రం అలా జరగదులే! సరిగ్గా పెళ్ళి నాటికి మీవూరొస్తాను. అంతే! నేను వద్దంటున్నా ఇన్ని రోజులు ముందుగా వెళుతున్నావు గదా! అందుకే నాకు కోపం" అన్నాడు.


దివిజ గలగలా నవ్వి "అదీ చూద్దాం! అబ్బాయిగారి నిగ్రహం ఏపాటిదో!" అంటూ విష్ణుని తన మీదకు లాక్కుంది.

ఆ తర్వాత వారిద్దరి మధ్య మాటలు కరువయ్యాయి!

పది నిమిషాల తర్వాత విష్ణు ప్రక్కకు తిరిగి పడుకుంటూ దివిజను తన గుండెల మీదకు చేర్చుకున్నాడు. ఆమె చెవి దగ్గర నోరుపెట్టి "యీ నైటీలు కనిపెట్టిన మహానుభావుడు ఎవడోకాని వాడికి మా మగజాతి చాలా ఋణపడి వుందోయ! కన్వీనియన్స్ ప్లస్ కంఫర్ట్!" అన్నాడు గునగునగా.

"షటప్!" అంటూ అతని నోరు మూసింది దివిజ. అయితే చేతులతో మాత్రం కాదు! దివిజ పుట్టింటికి వచ్చి మూడు రోజులయింది. ఇంటి నిండా బంధువులు వున్నా, దివిజ వాళ్ళతో కలవలేకపోతున్నది. అందుకు కారణం పదే పదే విష్ణు ఆమె మనసులో మెదలుతూ వుండడం. అతని ఆలోచనలు ఆమె మనసుని జోరీగల్లా ముసురుతూ వుండడం!

'చెల్లెలి పెళ్ళి ఇంకా పది రోజులపైనే వుంది. తల్లిదండ్రుల మాట త్రోసి పుచ్చలేక తనేదో ముందే వచ్చేసింది. ఆఫీసులో శెలవు సమస్య మూలంగా




పెళ్ళి ఒక రోజు ముందు మాత్రం రాగలనన్నాడు విష్ణు. పెళ్ళయిన ఈ ఒకటిన్నర సంవత్సరంలో • తాము ఎప్పుడూ ఇన్ని రోజులు దూరంగా వుండలేదు. విష్ణు ఎలా వున్నాడో ఏమో!"

ఇలాంటి ఆలోచనలతో దివిజ అన్యమనస్కంగా వుండడం గమనించిన ఆమె అక్కలు, ఆడబిడ్డలు వేళాకోళం పట్టించసాగారు.

"ఏమ్మా! మరీ అంత బెంగైతే ఎలాగ మీ ఆయన మీద! కొంగున ముడేసుకొని రాలేకపోయావా?"

ఈ పరిహాసాలకు దివిజ ఉడుక్కునేది!

"ఏళ్ళకేం తెలుసు? తనని వదిలి ఒక్క క్షణం కూడా వుండలేడు విష్ణు. ఆఫీసు వదలగానే ఎక్కడికీ వెళ్ళకుండా నేరుగా ఇంటికే వచ్చేస్తాడు. తను ఎదురుగా వుంటే ఈ లోకం పట్టించుకోడు. అలాంటి మనిషి ఇన్ని రోజులు ఎలా వున్నాడో ఎంత దిగులుపడి పోతున్నాడో!" అని బాధపడసాగింది.

తనను వదిలి వుండలేక నాలుగైదు రోజులకల్లా విష్ణు ఇక్కడికి వచ్చేస్తాడన్న ఆమె ఆశ నెరవేరలేదు!

దివిజ దగ్గర బాగా చనువున్న బంధువులావిడ దివిజను మరింత ఆటపట్టించాలని "ఇన్నేసి రోజులు మొగుడిని ఒంటరిగా వదిలేసి వస్తే డేంజర్ పిల్లా! అసలే మీ ఆయన మన్మధుడికి దగ్గర చుట్టంలా వుంటాడు. ఆఫీసు నిండా ఆడపిల్లలే అని విన్నాను. ఏ తేనెటీగో కుట్టిందంటే నీ పని కాస్త గోవిందా? జాగ్రత్త మరి?" అని హెచ్చరించసాగింది.

ఈ మాటలతో దివిజ మనసు నిండా భయం చోటు చేసుకుంది!

"విష్ణు అలాంటి వాడు కాదని తన మనసుకి తెలుసు. కాని అన్ని క్షణాలు ఒకేలా వుండవు గదా! అవకాశం, ప్రోత్సాహం లభిస్తే ఎంతటి ఋష్యశృంగుడైనా వ్రతం తప్పి తీరుతాడు.

ఇలాంటి భయాలతో మరో రెండు రోజులు గడిపింది దివిజ! ఏ క్షణాన్నైనా విష్ణు తన సమక్షంలో వాలిపోతాడన్న ఆమె నమ్మకం ఏ మాత్రం ఫలించకపోవడంతో దివిజకు కళ్ళ నీళ్ళ పర్యంతం అయింది.

వీటన్నింటికీ తోడు రాత్రిళ్ళు ఒక సమస్యగా తయారయ్యి దివిజకు పట్టుపరుపు ముళ్ళ పానుపులా అనిపించసాగింది. పడక మీద వాలగానే విష్ణు ఆమె తలపుల్లోకి వచ్చేవాడు. అతని మాటలు, చేష్టలు, అల్లరి, అతని కౌగిలి, సుఖం అన్నీ ఒక్కొక్కటీ వరుసగా గుర్తుకొస్తూ ఆమె శరీరాన్ని దహింపచేసేవి. తపన, తమకంతో ఆమెకు నిద్ర కరువైంది. ఒక్కో సంఘటన ఆమె మనసులో మెదులుతూ తీయని బాధతో వరాలు పరవశించేవి! అలాంటి ఒక సంఘటనను ఆమె గుర్తు చేసుకోసాగింది.

పెళ్ళయిన కొత్తల్లో తన పుట్టిన రోజు వచ్చింది. విష్ణు తనని స్కూటర్ మీద తీసుకెళ్ళి నాలుగైదు షాపులు తిరిగి తనకు నచ్చిన చీరకొని పెట్టాడు. ఇంటికొచ్చిన తర్వాత తను ఆ చీర కట్టుకొని అతని ఎదురుగా నిలబడి "ఎలా వుంది ఈ చీర నాకు? " అని ప్రశ్నించింది.

'ప్చ్' అన్నాడు విష్ణు పెదవి విరుస్తూ'

తను ఆశ్చర్యపోయింది. తన ఒంటికి ఎంతగానో నప్పింది ఈ చీర! రంగు, డిజైన్ చాలా కొత్తగా వున్నాయి. అలాంటి చీరలో తనని చూసి విష్ణు పెదవి విరవడమా! "నేను ప్యాకింగ్ మెటీరియల్‌కి అంత ఇంటపార్టెన్స్ ఇవ్వనోయ్! లోపలున్న మెటీరియల్‌పైనే నా ఇంటరెస్ట్" అన్నాడు విష్ణు కొంటెగా నవ్వుతూ.

అతని మాటల్లోని భావం అర్థమయ్యేసరికి తన ముఖం ఎర్రగా కందిపోయింది. సిగ్గుతో, చిరుకోపంతో!

"యూ నాటీ!" అంటూ అతని మీద పడిపోయి జుట్టు చెరిపేసి బుగ్గకొరికి అల్లరి చేసింది తను.

విష్ణు తనని పొదివి పట్టుకొని గుండెల మీద పడుకోబెట్టుకొని "మీ ఆడవాళ్ళు పుట్టిన రోజున కొత్తచీర కొనిపెట్టమని భర్త ప్రాణాలు తోడడం ఎంత అవివేకం! బర్త్‌డే వాడు బర్త్‌డే సూట్‌లో వుండడమే సబబు" అన్నాడు.

సిగ్గుల మొగ్గ అయింది తను.

మళ్ళీ విష్ణు అన్నాడు.

"నీ కోరిక కాదనడం బావుండదని నీకు చీరకొని పెట్టానుగాని, నాకైతే బొత్తిగా ఇష్టం లేదోయ్! ఎందుకంటే నువ్వు ఎంత మంచి చీర కట్టుకున్నా నాకు ఆనందం కలగదు. కారణం తెలుసా! చీరలోకంటే చీర లేకుండానే నువ్వు అందంగా వుంటావు నా కళ్ళకి!"

"మరీ మరీ డేంజరస్‌గా తయారవుతున్నారు. ఇక ఆపండి ఈ మాటలు" అన్నది తను.

"ఓ.కె. డియర్! శ్రీమతిగారి కోరిక ప్రకారం మాటలు బంద్! చేతలే ఇక!" అంటూ తనని అల్లుకుపోయాడు విష్ణు!

ఇలాంటి సంఘటనలు ఒక్కొక్కటీ గుర్తుకు వస్తుంటే ప్రతి రాత్రి నిద్రలేని రాత్రి అయ్యేది దివిజకు. తను లేని కారణంగా భర్త పరాయి స్త్రీలకు దాసోహం అవుతాడేమోనన్న భయం, భర్తకు దూరంగా వున్న కారణంగా అనుభవిస్తున్న విరహవేదన, తన కోసం భర్త రాలేదన్న ఉక్రోషం, అన్నీ కలిసి ఆ రాత్రి దివిజ ఒక నిర్ణయానికి వచ్చేలా చేశాయి!

** ** **

కూతురు మాటలు విని ఆశ్చర్యపోయాడు దివిజ తండ్రి శ్రీనివాస్! "ఏమిటమ్మా! పెళ్ళి యింకో వారం కూడా లేదు. ఇప్పుడు పూరెళతావా?" అని అడిగాడు.

"అవును నాన్నా! కొన్ని నగలు, చీరలు ఇంట్లోనే మర్చిపోయి వచ్చాను. వెళ్ళి వాటిని తీసుకొని వెంటనే ఆయనతో కలిసి తిరిగొచ్చేస్తాను" అన్నది. తను చెప్పే కారణం తండ్రి నమ్ముతాడన్న ఆశలేకున్నా అంతకు మించి కారణం దొరకలేదు దివిజకు.

"అల్లుడికి ఫోన్లో చెబితే అతను తెస్తాడు గదా!" అంటున్న శ్రీనివాస్‌ని అతని భార్య రాజేశ్వరి అడ్డుకున్నది.

"వెళ్ళాలని అది ఆరాటపడుతున్నది గదండీ!! వెళ్ళనివ్వండి! రెండ్రోజుల్లో అబ్బాయిని వెంట బెట్టుకొని తిరిగొస్తానని అంటున్నది కదా!" అని భర్తకు నచ్చ చెప్పింది.

తల్లికి మనసులోనే కృతజ్ఞతలు చెప్పుకున్నది దివిజ

"మరి రిజర్వేషన్ లేకుండా ప్రయాణం అంటే కష్టం కదూ?"

అనుమానం వెలిబుచ్చాడు శ్రీనివాస్!

"ఫర్వాలేదు నాన్నా! రేపు ఉదయాన్నే కృష్ణా ఎక్స్‌ప్రెస్‌కి బయలుదేరుతాను. సాయంత్రానికి నెల్లూరు చేరిపోతాను" అన్నది దివిజ.

సరేనన్నట్టు తల వూపాడు శ్రీనివాస్!

మరుసటి రోజు ఉదయం సికింద్రాబాదు స్టేషన్‌లో కృష్ణా ఎక్స్‌ప్రెస్

ఎక్కించాడు దివిజను ఆమె తండ్రి!

రైలు బయలుదేరింది. దివిజ మనసు రైలుకంటే వేగంగా పరుగులు తీస్తున్నది. ఎప్పుడెప్పుడు వెల్లూరు చేరుతుందా రైలు అని క్షణాలు యుగాల్లా గడుపుతున్నది.

ఒక గంట ఆలస్యంగా సాయంత్రం ఏడు గంటలకు వెల్లూరు చేరింది రైలు. సూట్‌కేసు తీసుకొని రైలు దిగింది దివిజ! అప్పుడే స్టేషన్లో అనౌన్స్‌మెంట్ వినిపించింది.

'చెన్నై నుండి హైదరాబాదు వెళ్ళే చెన్నై ఎక్స్‌ప్రెస్ మరి కొద్ది క్షణాల్లో ఒకటో నెంబరు ప్లాట్‌ఫారం మీదికి వచ్చును! అన్న అనౌన్స్‌మెంట్ మూడు భాషల్లో వినిపించింది. దివిజ యధాలాపంగా ఒకటో నెంబరు ప్లాట్‌ఫారంవైపు చూసింది. హిగ్గిన్ బొదమ్స్ బుక్‌స్టాల్ దగ్గర చేతిలో సూట్‌కేస్ పట్టుకొని నిలుచున్న వ్యక్తిని చూడగానే దివిజ కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి. ఆనందంతో మనసు ఉరకలు వేసింది!

అతను విష్ణు!

వెంటనే ఆమె మనసుకి స్ఫురించింది. సూట్‌కేసు పట్టుకొని స్టేషన్లో వున్నాడంటే బహుశా చెన్నై ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాదుకి ప్రయాణం కాబోలు! తన రైలు రావటం ఇంకో పది నిమిషాలు ఆలస్యం అయి వున్నా, తను ఆ ప్లాట్‌ఫారం వైపు చూడకపోయినా తను విష్ణుని మిస్ అయ్యేది. ఈ వూహ మనసుకి స్ఫురించగానే ఆమె గుండె ఆగినంత పనయింది!

ఒకటో నెంబరు ప్లాట్‌ఫారం మీదికి ట్రెయిన్ రాబోతున్న శబ్దం!

దివిజ ఇంక ఆలస్యం చేయలేదు.

తన ప్లాట్‌ఫారం నుంచి ఒకటో నెంబరు ప్లాట్‌ఫారం మీదికి వినిపించేలా "విష్ణూ" అని గట్టిగా కేక పెట్టింది.

ప్లాట్‌ఫారం మీది జనం అంతా తనని చూస్తున్నా ఆమె పట్టించుకోలేదు. "విష్ణూ!" అని మరోసారి గట్టిగా అరిచింది.

ఆ అరుపు విష్ణు చెవులను తాకింది. తలెత్తి అటూ ఇటూ చూసిన అతని కళ్ళకు ఎదురు ప్లాట్‌ఫారం మీద సూట్‌కేసుతో నిలుచుని వున్న దివిజ కనిపించింది.

ఆశ్చర్యం, ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతూ "హాయ్ దివిజా!" అంటూ చెయ్యి వూపాడు విష్ణు!

బదులుగా నవ్వుతూ తనూ చెయ్యి వూపింది దివిజ!

** ** **

"పెళ్ళి రోజుకిగాని హైదరాబాదు రానని బింకాలు పలికిన అయ్యగారు వారం రోజులు ముందుగానే ప్రయాణం అయ్యారంటే ఏమిటో కారణం?" విష్ణు ఛాతీమీద తల వాల్చి పడుకున్న దివిజ మురిపెంగా అడిగింది.

విష్ణు ఆమె కురులు సవరిస్తూ "విరహంతో సమరం చేసే శక్తి, ఓపిక లేక ఆఫీసర్ ముఖాన మెడికల్ సర్టిఫికెట్ పడేసి వున్న ఫలాన బయలుదేరాను. అది సరేనోయ్! కబురుకూడా లేకుండా నువ్వు ఇలా దిగబడ్డావేమిటి?" అని అడిగాడు.

"ఏం చెయ్యనోయ్! మనిషినైతే అక్కడున్నాను గాని. నా మనసంతా నీ చుట్టూ తిరుగుతూనే వుంది. తమరి అల్లరి, ఆగడం అన్నీ గుర్తుకొచ్చి నన్నక్కడ నిలవనీయలేదు. నాకూ విరహంతో సమరం చేసే శక్తి లేక నీతో 'సమరానికి వచ్చేశాను" అన్నది దివిజ.

"అయితే ఈ రాత్రంతా ఈ బెడ్ రణరంగంగా మారిపోతుందేమో!" భయం నటిస్తూ అడిగాడు విష్ణు!

"నాకేం అభ్యంతరం లేదు. నీతో సమరం నాకెప్పుడూ సంతోషమే! నేనెప్పుడూ సిద్ధమే!" అంటూ గాఢంగా విష్ణుని అల్లుకుపోయింది దివిజ!



జీనత్ పైదాడి

ఒకప్పటి సెక్స్ సింబల్‌గా పేరు పొందిన జీనత్ తనపై తన అత్తమామలు దాడిచేశారంటూ పోలీసు కంప్లయింటు ఇచ్చింది. నటుడు మజహర్ ఖాన్ ను పదకొండేళ్ల క్రితం పెళ్లి చేసుకున్న ఆమె గత సంవత్సరం విడాకులు పొందింది. ఓ పాతికేళ్ళ కుర్రాడితో ఆమెకు అక్రమసంబంధం వుందంటూ ఆమె భర్త స్టేట్‌మెంట్లు ఇచ్చాడు కూడా. ఆమె అత్తమామలు, ఆడబిడ్డలు అందరూ అప్పుడే ఆపరేషన్ అయిన ఆమె కంటి మీదకూడా దాడిచేసి విధ్వంసం సృష్టించారని ఆమె ఒక పత్రికా సదస్సును ఏర్పాటు చేసింది కూడా.

గాయమైన గుండె

అందమైన కుర్రాడిగా పేరు తెచ్చుకున్న చంద్రచూడ్‌సింగ్ ప్లేబోయ్ గానూ బిరుదు పుచ్చుకున్నాడు. అయినా అదంతా ఒట్టిదే. నేను మాత్రం మనిషిని కాదా. అప్పుడప్పుడూ కొంతమంది అమ్మాయిలతో ప్రేమలో పడినది నిజమే కానీ నేను ప్రేమల్లో పడినప్పుడల్లా విపరీతంగా గాయపడ్డాను. గాయపడినా నా మనసు బండబారలేదు. అసలు నేను సిగ్గరిని. కానీ ప్లేబోయ్‌ని కాను. నా హీరోయిన్లను అడగండి నేనెంత సిగ్గరినో తెలుస్తుంది అంటున్నాడు.




## రూ. 2,50,000/-లు విలువగల బహుమతులను గెలుపొందండి

| | | |
|---|---|---|
| 9 | | |
| | 10 | |
| | | 11 |

ప్రత్యేక బహుమతి:
హీరో మోటార్‌సైకిల్ (లేదా)
చేతక్ స్కూటర్ (లేదా)
కలర్ టి.వి.

| | | |
|---|---|---|
| 8 | 13 | 6 |
| 7 | 9 | 11 |
| 12 | 5 | 10 |

కన్సోలేషన్ బహుమతులు:

మ్యూచువల్ బెనిఫిట్ పథకము ప్రకారం కెమెరా, టూ-ఇన్-వన్, ట్రాన్సిస్టర్, శారీస్, రిస్ట్‌వాచ్.

ఇచ్చినట్టి ఉదాహరణ ప్రకారం పోస్టుకార్డ్/ఇన్‌లాండ్ లెటర్/ఎన్వలప్‌పై 9 ఖాళీ గడులను గీయండి. 6 నుండి 14 వరకు గల అంకెలను ఉపయోగిస్తూ నిలువుగా, అడ్డంగా, ఏటవాలుగా ఎటుకూడినా మొత్తం '30' వచ్చేలా చూడండి. ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించాలి. ఆర్డినరీ మెయిల్ ద్వారా 10 రోజులలోగా మీ ఎంట్రీలను పంపండి. ముందుగా చేరిన 20 ఎంట్రీలకు టైటాన్ వాచ్ గోల్డెన్‌చెయిన్ బహూకరించబడును.

**BHARAT ENTERPRISES** (G-10)

POST BOX No: 9298, DELHI-110 092